తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 29
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 10-08-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....

విలేకర్లు కావలెను

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

# ఐఐటీలో ఆగని ఆత్మహత్యలు



**తన చావుకు ఎవరూ కారణం కాదంటూ సూసైడ్ లెటర్**
**పోలీసులకు సమాచారం ఇచ్చిన హాస్టల్ సిబ్బంది**

**హైదరాబాద్, ఆగస్టు 9, (న్యూస్ పల్స్)**

ఐఐటీ హైదరాబాద్‌లో మరో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. తన చావుకు ఎవరూ కారణం కాదంటూ సూసైడ్ లెటర్ రాసి హాస్టల్ గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. వివరాల్లోకెళ్తే.. ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో ఒడిశా రాష్ట్రానికి చెందిన విద్యార్థిని మమైత నాయక్ ఎంటెక్ చదువుతుంది. మంగళవారం హాస్టల్‌లోని తన గదిలో ఫ్యానుకు ఉరివేసుకుని విగత జీవిగా కనిపింపించింది. ఒరియా భాషలో తన చావుకు ఎవరూ కాదని, చదువు విషయంలో ఒత్తిడికి గురవుతున్నట్లు సూసైడ్ లెటర్ రాసి బలవణ్మరణానికి పాల్పడింది. హాస్టల్ సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సూసైడ్ లెటర్ స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. సంగారెడ్డి డీఎస్పీ రమేశ్‌కుమార్ మాట్లాడుతూ .. మమైత ఆత్మహత్యకు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. రెండు వారాల క్రితమే విద్యార్థి క్యాంపస్‌లో చేరిందని, జూలై 26న క్యాంపస్‌కు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం విద్యార్థిని మృతదేహాన్ని సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. చదువులో ఒత్తిడి తట్టుకోలేకే చనిపోతున్నానని మమైతా సూసైడ్ నోట్‌లో పేర్కొంది. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో ఇప్పటివరకు ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని తనువు చాలించారు. తాజాగా మరో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడటంతో.. విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. 2022, 23 ఏడాది వ్యవధిలోనే నలుగురు ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. చదువులు చదవలేక, ఒత్తిడిని తట్టుకోలేక విద్యార్థులు తనువుచాలిస్తున్నారు. పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం, చిన్న సమస్యలకే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి దారుణ నిర్ణయాలు తీసుకుంటున్నారు.హైదరాబాద్ ఐఐటీలో ఆత్మహత్యలు ఆగడం లేదు. దాదాపు ఏడాదిలో నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. గతేడాది ఆగస్టు 31న ఏపీ నంద్యాల జిల్లాకు చెందిన విద్యార్థి రాహుల్ మంచానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అదే ఏడాది సెప్టెంబర్ 6న రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌కి చెందిన ఐఐటీ పూర్వ విద్యార్థి మేఘ్ కపూర్ సంగారెడ్డిలో ఓ హోటల్‌పై నుంచి కిందికి దూకి బలన్మరణానికి పాల్పడ్డాడు. జులై 17వ తేదీన క్యాంపస్ నుంచి బయటికి వెళ్లిన నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన కార్తీక్ వైజాగ్‌లో శవమై తేలాడు. మంగళవారం ఒడిశాకు చెందిన మమైతా నాయక్ క్యాంపస్ హాస్టల్ రూమ్‌లో ఫ్యాన్‌కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.ఐఐటీ హైదరాబాద్‌లో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు తల్లిదండ్రుల్లో గుబులురేపుతున్నాయి. ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లోనే విద్యార్థులు వరుసగా బలన్మరణాలకు పాల్పడుతున్నారని, తమ పిల్లల భవిష్యత్తు ఏమౌతుందోనని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐఐటీ అధికారులు సైతం ప్రత్యేక చర్యలు చేపట్టారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించేలా క్యాంపస్‌లో యాజమాన్యం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసింది. విద్యార్థుల సమస్యలు, ఒత్తిడికి కారణాలు తెలుసుకుని వారికి చికిత్స, కౌన్సెలింగ్ ఇవ్వనున్నారు.




## ఈ నెలాఖరుకే అభ్యర్థులు

# 3 పార్టీలు ముమ్మర కసరత్తు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తోంది. ఈ లెక్కన ఇంకా మూడు నెలల గడువు వుంది. రాష్ట్రంలో ఎన్నో రాజకీయ పార్టీలున్నా మూడు పార్టీలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. అధికార భారత రాష్ట్ర సమితిని ఢీ కొనేందుకు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు సమాయత్తమవుతున్నాయి. విపక్షాలను ఎదుర్కొనేందుకు తన దగ్గర ఇంకా ఎన్నో అస్త్రాలున్నాయని తాజాగా ముఖ్యమంత్రి ఇటీవల అసెంబ్లీలో వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఇదివరకే పలు డిక్లరేషన్లను ప్రకటించి ఓటర్లకు వరాలను ప్రకటించింది. ప్రియాంక గాంధీ వస్తే మహిళా డిక్లరేషన్ వెల్లడించేందుకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూనే సంక్షేమం పేరిట వరాల జల్లు కురిపిస్తోంది. మొన్నటి వరకు మూడు వేల రూపాయలుగా వున్న దివ్యాంగుల పెన్షన్‌ని రూ. 4,016కు పెంచారు. 43 వేల ఆర్టీసీ కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపుతూ వారి చిరకాల కోరికను తీర్చింది. టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చింది కేసీఆర్ సర్కార్. మరోవైపు లక్షల్లో వున్న ప్రభుత్వ ఉద్యోగులను మచ్చిక చేసుకునేందుకు త్వరలో వేతన సవరణ సంఘాన్ని (పీఆర్సీ)ని వేయనున్నట్లు సీఎం వెల్లడించారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ కూడా తెలంగాణకు తామేం చేశామో చాటుకునేందుకు యధాశక్తి ప్రయత్నిస్తోంది. ఇటీవల వరంగల్ సభకు వచ్చిన ప్రధాని మోదీ గత 9 ఏళ్ళలో తెలంగాణకు తమ ప్రభుత్వం చేసిన ప్రయోజనాలను వివరించారు. రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రెండ్రోజుల క్రితం తెలంగాణలో 21 రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు ప్రధాని మోదీ.




గృహలక్ష్మిలో గందరగోళం

## అధ్వాన స్థితిలో ప్రభుత్వ పాఠశాలలు ఎంఈఓ ఆఫీస్ ని ముట్టడించిన రాగిడి




# మణిపూర్ లో భరతమాతను చంపేశారు

**ఈశాన్య రాష్ట్రంలో హింసకు బీజేపీ రాజకీయాలే కారణం**
**కాంగ్రెస్ ఎంపీ రాహుల్**
**అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు**
**మణిపూర్‌పై ప్రధాని మౌనంపై ప్రతిపక్ష సభ్యుల నిలదీత**
**అవిశ్వాసంపై కొనసాగిన చర్చ**




## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మగౌరవ సదస్సు

# గోడపత్రిక ఆవిష్కరణ

**కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొండ కింది సురేందర్ రెడ్డి, శేరి కరుణాకర్ రెడ్డి**



**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ ఉద్యమంలోతమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆత్మ గౌరవ సదస్సు ఆగస్టు 20వ తారీఖున ఇందిరాపార్క్ దగ్గర గద్దరన్న ప్రాంగణంలో జరుగుతున్న సదస్సు గోడ పత్రికను మేడిపల్లి అమరవీరుల స్థూపంవద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదస్సుకు పెద్ద ఎత్తున ఉద్యమకారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొండకింది సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిననాటి నుంచి బడుగు బలహీన వర్గాలకు అన్ని రకాల సంక్షేమ పథకాల అందిస్తూ రైతులకు రైతుబంధు, దళితులకు దళిత బంధు, బీసీ వర్గాలకు బీసీ బంద్, అన్ని వర్గాలకు ఆసరాగా ఉండుకుంటూ, స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు తన సమయాన్ని వెచ్చించి, జీవితాలను త్యాగం చేసి తెలంగాణ ఏర్పాటు కోసం కొట్లాడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్ష నెరవేర్చకపోవడం అనేది చాలా బాధాకరమైన విషయం. అధికార పార్టీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఉద్యమకారుల యొక్క ఆకాంక్షల గురించి మాట్లాడటం సంతోషకరమైన విషయం. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కె సి ఆర్ తెలంగాణ ఉద్యమకారుల గురించి ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ పటోళ్ల సురేందర్ రెడ్డి, ఉద్యమకారులు శేరి కరుణాకర్ రెడ్డి, గంగారం లక్ష్మణ్, బీఎస్పీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సుక్క దయానంద్, సింగారం వెంకటస్వామి, ఉదారి లక్ష్మణ్, చారి తదితరులు పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

# ఈ నెలాఖరుకే అభ్యర్థులు
# 3 పార్టీలు ముమ్మర కసరత్తు

**హైదరాబాద్, ఆగస్టు 9, (న్యూస్ పల్స్)**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తోంది. నవంబర్ మూడో వారం నుంచి డిసెంబర్ రెండో వారం మధ్యలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. ఈ లెక్కన ఇంకా మూడు నెలల గడువు వుంది. రాష్ట్రంలో ఎన్నో రాజకీయ పార్టీలున్నా మూడు పార్టీలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. అధికార భారత రాష్ట్ర సమితిని ఢీ కొనేందుకు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు సమాయత్తమవుతున్నాయి. విపక్షాలను ఎదుర్కొనేందుకు తన దగ్గర ఇంకా ఎన్నో అస్త్రాలున్నాయని తాజాగా ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ఇటీవల అసెంబ్లీలో వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఇదివరకే పలు డిక్లరేషన్లను ప్రకటించి ఓటర్లకు వరాలను ప్రకటించింది. ప్రియాంక గాంధీ వస్తే మహిళా డిక్లరేషన్ వెల్లడించేందుకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు సిద్ధమవుతున్నారు. మహిళా డిక్లరేషన్‌లో కర్నాటకలో ప్రకటించినట్లుగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని తాయిలంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. అధికార బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూనే సంక్షేమం పేరిట వరాల జల్లు కురిపిస్తోంది. మొన్నటి వరకు మూడు వేల రూపాయలుగా వున్న దివ్యాంగుల పెన్షన్‌ని రూ. 4,016కు పెంచారు. 43 వేల ఆర్టీసీ కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపుతూ వారి చిరకాల కోరికను తీర్చింది. టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చింది కేసీఆర్ సర్కార్. మరోవైపు లక్షల్లో వున్న ప్రభుత్వ ఉద్యోగులను మచ్చిక చేసుకునేందుకు త్వరలో వేతన సవరణ సంఘాన్ని (పీఆర్సీ)ని వేయనున్నట్లు సీఎం వెల్లడించారు. అయితే, పీఆర్సీ నివేదిక వచ్చేలోగా సమయం పడుతుంది కాబట్టి ఎన్నికలకు ముందే మధ్యంతర ఉపశమనం (ఐ.ఆర్.)ని ప్రకటిస్తామని కూడా చెప్పేశారు. ఇలా ఎన్నికలే లక్ష్యంగా సీఎం ఓట్ల వేటకు సిద్ధమవుతున్నారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ కూడా తెలంగాణకు తామేం చేశామో చాటుకునేందుకు యధాశక్తి ప్రయత్నిస్తోంది. ఇటీవల వరంగల్ సభకు వచ్చిన ప్రధాని మోదీ గత 9 ఏళ్ళలో తెలంగాణకు తమ ప్రభుత్వం చేసిన ప్రయోజనాలను వివరించారు. రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రెండ్రోజుల క్రితం తెలంగాణలో 21 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు ప్రధాని మోదీ. ప్రజలకు మేళ్ళు చేస్తూ వారిని మచ్చిక చేసుకుంటున్న రాజకీయ పార్టీలు




తాజాగా గెలుపు గుర్రాల ఎంపికపై దృష్టి సారించాయి .2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్ళి విపక్షాలకు ప్రిపరేషన్ టైం లేకుండా చేసి.. ఘన విజయం సాధించిన కేసీఆర్ అభ్యర్థుల ఎంపిక కోసం ఓవైపు ఇంటలిజెన్స్ నివేదికలను తెప్పించుకుంటూనే ప్రయివేటు సర్వే సంస్థల నివేదికలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌కు చెందిన ఐప్యాక్ బృందంతో ఇదివరకే రెండు సార్లు సర్వే చేయించినట్లుగా తెలుస్తోంది. ఆయన లిస్టులో నెగెటివ్ రిపోర్టు వచ్చిన వారికి ఇదివరకే కేసీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ఆ తర్వాత మూడు నెలల వ్యవధిలో మరోసారి ఐప్యాక్ టీమ్ సర్వే జరిపి కేసీఆర్‌కు రిపోర్టిచ్చింది. తాజా రిపోర్టులో నెగెటివ్ వచ్చిన సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కేసీఆర్ షాకిస్తారని తాజాగా ప్రచారం జరుగుతోంది. ఆగస్టు నెలాఖరు నాటికే సగానికిపైగా అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేస్తారని తెలుస్తోంది. అధిక మాసం కావడంతో కేసీఆర్ సెంటిమెంటు పరంగా కొంత ఆలోచిస్తున్నారని, లేకపోతే ఆగస్టు 12 లేదా 13 తేదీలలోనే ఏకంగా 87 సీట్లకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించే వారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అధిక మాసంలో ఎందుకనుకుంటే మాత్రం ఆగస్టు 17 తర్వాత ఏ క్షణమైనా బీఆర్ఎస్ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటిస్తారని సమాచారం. అయితే, ఈ జాబితాలో సిట్టింగులందరికీ ఛాన్సిస్తారా లేక కొందరికి మొండిచేయి చూపుతారా అన్న ఆసక్తి రేపుతోంది. సిట్టింగుల్లో ఎవరికైనా టిక్కెట్ దక్కకుంటే వారు ప్రత్యర్థి పార్టీల వైపు చూసే అవకాశాలుండడంతో వారితో ముందుగానే ఓ మాట చెప్పడం ద్వారా వారి భవిష్యత్‌పై భరోసా కల్పించాలని కూడా కేసీఆర్ అనుకుంటున్నట్లు తెలుస్తోంది. 2018లో అనూహ్య నిర్ణయంతో ముందస్తుకు వెళ్ళిన కేసీఆర్... ఎన్నికలకు చాలా ముందుగానే అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. సెప్టెంబర్ నెలలోనే అభ్యర్థులను ప్రకటించి.. గ్రౌండ్ వర్క్ చేసుకోమని వారికి చెప్పారు. తెలంగాణలో 119 సీట్లుండగా ఎన్నికలకు మూడు నెలల ముందుగానే ఏకంగా 105 సీట్లకు అభ్యర్థులను ప్రకటించేశారు ఆనాడు.

తాజాగా 80 నుంచి 87 సీట్లకు అభ్యర్థుల జాబితాను కేసీఆర్ ఖరారు చేసినట్లు సమాచారం. ఆగస్టు మూడో వారం కల్లా జాబితాను వెల్లడిస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే అంతర్గత ప్రజాస్వామ్యం కొద్దిగా ఎక్కువ పాళ్ళలో వుండే కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులను ముందస్తుగా ప్రకటిస్తే వచ్చే కష్టనష్టాలను పార్టీ రాష్ట్ర వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న ఏఐసీసీ బృందం అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఎన్నికల కమిటీలో ఏకాభిప్రాయం కుదిరిన 35 నుంచి 40 మందితో ఆగస్టు చివరి వారంలో అభ్యర్థుల జాబితాను విడుదల చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సంసిద్ధమవుతున్నది. కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా అనుసరించిన వ్యూహాన్నే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోను అనుసరించనున్నట్లు తెలుస్తోంది. సర్వేల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇదివరకే ప్రకటించారు. తన ఎంపిక కూడా సర్వే రిపోర్టు ఆధారంగానే జరుగుతందని రేవంత్ చెప్పడం కొంత అతిశయోక్తే అయినా ఆ పార్టీ సర్వేలనే నమ్ముకుంటోందని ఆయన మాటల ద్వారా తెలుస్తోంది. ఇక ఇంకోవైపు బీజేపీ కూడా 30 నుంచి 40 సీట్లకు అభ్యర్థులను ముందే ప్రకటించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మెన్ ఈటల రాజేందర్‌ని ఆగస్టు 8న బీజేపీ అధిష్టానం ఢిల్లీకి పిలిపించుకుంది. రాష్ట్ర స్థాయిలో ఎన్నికల కమిటీని ఇటీవలనే బీజేపీ నియమించుకుంది. అయితే, టీ.బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, ఇటీవల బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొందిన బండి సంజయ్ కుమార్, ఎన్నికల కమిటీ సారథి ఈటల రాజేందర్, బీజేపీ ఓబీసీ సెల్ ఛైర్మెన్ డా. కే.లక్ష్మణ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డి.కే. అరుణల మధ్య ఏకాభిప్రాయం కుదిరిన అభ్యర్థుల పేర్లతో ముందుగానే జాబితాను ప్రకటిస్తే ఎలాంటి సమస్య వుండదని బీజేపీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అన్నీ కుదిరితే బీజేపీ అభ్యర్థుల జాబితా కూడా ఆగస్టు నెలాఖరుకే వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.




## భోళాశంకర్' మూవీపై కోర్టుకెక్కిన డిస్ట్రిబ్యూటర్

**హైదరాబాద్, ఆగస్టు 09**

టాలీవుడ్ లో పలు సినిమాలను నిర్మించి ప్రస్తుతం నిర్మాతలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఏకే ఎంటర్టైన్మెంట్స్ అధినేతలు అనిల్ సుంకర , గరికపాటి కృష్ణ కిషోర్ తనను నమ్మించి మోసం చేశారంటూ విశాఖపట్నంకి చెందిన ప్రముఖ ఫిలిం డిస్టిబ్యూటర్ బత్తుల సత్యనారాయణ (సతీష్ వైజాగ్) ఆరోపిస్తూ బుధవారం తనకు జరిగిన అన్యాయంపై ఓ ప్రెస్ నోట్ ను విడుదల చేశారు. "ఏజెంట్ మూవీ డిస్ట్రిబ్యూషన్ హక్కుల విషయంలో అనిల్ సుంకర, గరికపాటి కృష్ణ కిషోర్ నన్ను మోసం చేశారు. వాళ్ళు చేసిన అన్యాయం ఏంటో ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏప్రిల్ నెలాఖరులో రిలీజైన ఏజెంట్ సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులను తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక.. మూడు రాష్ట్రాలకు ఐదు సంవత్సరాల పాటు నాకు చెందిన గాయత్రీ దేవి ఫిలిమ్స్ కు ఇస్తామని అగ్రిమెంట్ నాకు రాసిచ్చి, 30 కోట్ల రూపాయలు తీసుకొని నన్ను మోసం చేశారు" అని తెలిపారు."బ్యాంక్ అకౌంట్ రూపంలో నా సహచర వ్యాపార మిత్రులు సహకారంతో రూ.30 కోట్ల రూపాయల వైట్ మనీని ఏజెంట్ సినిమా మూడు రాష్ట్రాల హక్కుల కోసం నేను చెల్లించినట్టు పక్కాగా ఆధారాలు ఉన్నప్పటికీ వాళ్లు ఆ సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులను విడుదల సమయంలో కేవలం విశాఖపట్నం జిల్లా వరకు మాత్రమే అందజేసి అగ్రిమెంట్కు తూట్లు పొడిచారు. ఆ తర్వాత మే 1వ తేదీన హైదరాబాద్లోని వాళ్ళ ఆఫీస్ కి వెళ్లి గరికపాటి కృష్ణ కిషోర్ ను నేను కలవడం జరిగింది. ఆయన అనిల్ సుంకరతో మాట్లాడారు. 'ఏజెంట్' సినిమాకు ఫైనాన్స్ సమస్యలు ఎదురయ్యాయి. సినిమా డిజాస్టర్ అయిందని చెప్పి మరుసటి రోజు అనగా.. మే 2వ తేదీన మళ్లీ ఆఫీసుకు వస్తే అండర్ టేకింగ్ లెటర్ ఇస్తామని నాకు చెప్పారు. నాకు అండర్ టేకింగ్ లెటర్ ఇవ్వడంతో డబ్బులు ఎలాగైనా వస్తాయన్న నమ్మకంతో తిరిగి వైజాగ్ వెళ్ళిపోయాను. ఆ తర్వాత వారు చేసిన 'సామజవరగమన' సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులను విశాఖపట్నం వరకు నాకే ఇచ్చారు"ని అన్నారు."ఆ సినిమా ద్వారా కేవలం కొద్ది డబ్బు మాత్రమే నాకు కవర్ అయింది. ఈ నేపథ్యంలో 45 రోజుల్లో నాకు రావలసిన మిగతా డబ్బును చెల్లిస్తామని, ఒకవేళ అలా చెల్లించకపోతే తమ తదుపరి సినిమా విడుదలలోపు ఇస్తామని నాతో ఒప్పందం చేసుకున్నారు. అయితే వాళ్ల తదుపరి సినిమా 'భోళాశంకర్' అయింది. కానీ కొద్ది రోజుల నుంచి వాళ్ళు నాకు సమాధానం ఇవ్వడం మానేశారు. ఫిలిం ఛాంబర్ పెద్దలకు కూడా ఈ విషయం చెప్పి సంప్రదింపులు జరిపినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో నాకు జరిగిన అన్యాయానికి న్యాయం జరగడం కోసం తప్పనిసరి పరిస్థితులలో కోర్టుకు వెళ్లడం జరిగింది.

విశాఖపట్నం డిస్ట్రిబ్యూటర్ గా సినీ పరిశ్రమతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. 'రంగస్థలం', 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' వంటి అనేక సినిమాలను నేను డిస్ట్రిబ్యూషన్ చేశాను. ఏకే ఎంటర్టైన్మెంట్స్ పైన వారు నిర్మించిన అలాగే ఇతర బ్యానర్స్ పైన భాగస్వాములతో కలిసి వారు తీసిన అనేక సినిమాలను నేను డిస్ట్రిబ్యూషన్ చేశాను. గతంలో ఎప్పుడూ డబ్బు గురించి సమస్యలు కానీ మోసాలు కాని తలెత్తలేదు" అని అన్నారు"కానీ ఇప్పుడు మాత్రం ఏకే ఎంటర్టైన్మెంట్స్ వారు నా దగ్గర రూ.30 కోట్లు తీసుకుని సమాధానం చెప్పకుండా ఎగ్గొట్టాలనే తలంపుతో ఆఖరికి నా మీద ఫోర్జరీ చేశారని నింద కూడా వేశారు. వాస్తవానికి ఆ మధ్య యూరోస్ ఇంటర్నేషనల్ వారికి వీరు ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ కావడంతో వీరిపై ఆ సంస్థ కేసులు కూడా పెట్టింది. అలాగే ఎంతోమందిని మోసం చేస్తూ వీరు తమ గుడ్ విల్ ను పోగొట్టుకున్నారు. ఇంకా ఎంతో మందికి వీళ్ళు బాకీలు ఉన్నారు. నా నీతి, నిజాయితీ ఏంటో సినీ పరిశ్రమతో పాటు అందరికీ తెలుసు. అయితే తెలియని వారి కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తున్నాను. నాకు న్యాయం జరగాలని ఆశిస్తూ అడ్వకేట్ కేశాపురం సుధాకర్ ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది. అంతేకాకుండా వాళ్లపై క్రిమినల్ కేసు కూడా ఫైల్ చేయడం జరిగింది. అలాగే ఫైనాన్షియర్స్ అందరి పైన ఈడికి ఫిర్యాదు చేయడం జరుగుతుంది" అని తెలిపారు

"మెగాస్టార్ చిరంజీవి గారు అంటే నాకు ఎంతో ఇష్టం. వారు నటించిన సినిమా అన్న ఉద్దేశంతోనే నేను ఆచితూచి ఇంతవరకు ఎక్కడా మీడియా దగ్గరికి వెళ్లకుండా ముందుకు సాగాను. కానీ నా మీద ఎప్పుడైతే ఫోర్జరీ నింద వేసి ఆ వార్తలను గ్రూపులలో తిప్పిస్తూ నన్ను అప్రతిష్టపాలు చేస్తున్నారు. అయినా కూడా నిజాయితీ, న్యాయం గెలుస్తాయని నేను నమ్ముతున్నాను. బుధవారం సాయంత్రం కోర్టులో విషయం తేలిన తర్వాత ప్రెస్ మీట్ పెట్టి అన్ని విషయాలు మాట్లాడతాం. వాస్తవాలను మీడియా ముందు ఉంచుతాం" అని తెలిపారు

## కొత్తగా మరో సర్కారీ డిగ్రీ కాలేజీలు

**హైదరాబాద్, ఆగస్టు 9, (న్యూస్ పల్స్)**

రాష్ట్రంలో మరో 5 కొత్త డిగ్రీ కాలేజీలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా తెలంగాణ సర్కార్ మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మరో 5 కొత్త ప్రభుత్వ డిగ్రీ కాలేజీలను మంజూరు చేసింది. ఈ మేరకు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

**కొత్త డిగ్రీ కాలేజీలు:**

మద్నూరు, కామారెడ్డి జిల్లా. ఆశ్వరావుపేట, భద్రాద్రి కొత్తగూడెం. ఇచ్చోడ, ఆదిలాబాద్. ఆమనగల్లు, రంగారెడ్డి జిల్లా. ఎల్లారెడ్డిపేట, సిరిసిల్ల జిల్లా. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి జూన్ నెలలోనే కొత్తగా 17 బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసింది తెలంగాణ సర్కార్. ఫలితంగా రాష్ట్రంలో బీసీ గురుకుల డిగ్రీ కళాశాలల సంఖ్య 33కు చేరింది. ఈ నూతన డిగ్రీ కాలేజీలతో రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో బీసీ గురుకుల డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేసినట్లు అయింది. కొత్త బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలను జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఏర్పాటు చేశారు.ఈ డిగ్రీ కాలేజీలతో 16వేలకుపైగా విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. బీసీ డిగ్రీ కాలేజీల ఏర్పాటు ఇలా ఉండగానే... కొత్తగా మరో ఐదు డిగ్రీ కాలేజీలను మంజూరు చేసింది.గడిచిన మూడు విద్యా సంవత్సరాల్లో కొత్తగా 15 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో నల్గొండ జిల్లాలోని ఆలియా, మహేశ్వరం, వికారాబాద్, పరిగి, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్, ధన్వాడ, మక్తల్, బడంగ్‌పేట్ ఉన్నాయి. ఒక్కో కాలేజీలో 240 సీట్లకు అనుమతినిచ్చారు .తెలంగాణ వైద్యవిధాన పరిషత్తు పరిధిలోని ఆస్పత్రుల్లో 3,124 పోస్టులు భర్తీ చేసేందుకు ఆర్థిక శాఖ మంగళవారం అనుమతులు ఇచ్చింది. ఈ ఉద్యోగాలను ఏడాది కాలపరిమితితో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎంటీఎస్ పద్ధతిలో నియమించనున్నట్టు ఉత్తర్వుల్లో తెలిపింది. 968 పోస్టులు కాంట్రాక్ట్ పద్ధతిలో, 2029 పోస్టులు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో, 127 పోస్టులను ఎంటీఎస్ పద్ధతిలో భర్తీ చేస్తారు.

# గృహలక్ష్మిలో గందరగోళం




**కరీంనగర్, ఆగస్టు 9, (న్యూస్ పల్స్)**

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకానికి సంబంధించిన దరఖాస్తుల విషయంలో గందరగోళంగా మారింది. దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ... కొన్నిచోట్ల అధికారులకు ఎలాంటి ఆదేశాలు రాలేదని చెబుతున్నారు.సొంత స్థలంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించే గృహలక్ష్మి స్కీమ్ కోసం తెలంగాణ వ్యాప్తంగా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. మండల స్థాయిలో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేయడంతో అప్లికేషన్లు స్వీకరిస్తున్నారు. అయితే పలు జిల్లాల్లో అధికారికంగా ఈ ప్రాసెస్ జరుగుతున్నప్పటికీ... మరికొన్ని జిల్లాల్లో దరఖాస్తుల విషయంపై గందరగోళం నెలకొంది.

**దరఖాస్తులపై గందరగోళం...**

గృహలక్ష్మి పథకానికి సంబంధించిన పలు దరఖాస్తులు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈనెల 10వ తారీఖులోపు దరఖాస్తు చేసుకోవాలంటూ పలు జిల్లాల కలెక్టర్లు అధికారికంగా ఆదేశాలు ఇచ్చారు. కానీ పలు జిల్లాల్లో మాత్రం ఆ పరిస్థితి కనిపిచటం లేదు. ఇక దరఖాస్తు నమూనా పత్రాలు కూడా వేర్వేరుగా ఉన్నాయి. సాధారణంగా ఓ పథకం తీసుకొస్తే... దరఖాస్తు నమూనా ఒకేలా ఉంటుంది. కానీ ప్రస్తుతం పరిస్థితి చూస్తుంటే... చాలా మండలాల్లో అందుకు భిన్నంగా ఉంది . ఒక్కో చోట ఒక్కో విధంగా దర్శనమిస్తున్నాయి. ఇక ఆగస్టు 10వ తేదీనే లాస్ట్ డేట్ అని చెప్పటంతో స్కీమ్ కోసం ఎదురుచూస్తున్న జనాలు కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఇదిలా ఉంటే ఎంపీడీవో కార్యాలయాల్లో లేదా కలెక్టరేట్ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలంటూ వార్తలు వస్తున్నాయి.ఇదే విషయంపై రంగారెడ్డి జిల్లా మంచాల మండల ఎంపీడీవో శ్రీనివాస్ తో హిందుస్థాన్ టైమ్స్ తెలుగు మాట్లాడింది. దరఖాస్తుల విషయంపై ఇంకా తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని చెప్పారు. పై అధికారుల నుంచి కూడా సమాచారం లేదని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో పలురకాల దరఖాస్తులు చక్కర్లు కొడుతున్నాయని...వాటిని నమ్మవద్దని సూచించారు. ఈ స్కీమ్ కు సంబంధించి రేపోమాపో క్లారిటీ రావొచ్చని అన్నారు.

**మార్గదర్శకాలు ఇవే...**

సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించే గృహలక్ష్మి పథకం మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. వంద శాతం రాయితీతో ప్రభుత్వం ఈ ఆర్థిక సాయం అందించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3 వేల మంది చొప్పున లబ్ధిదారులకు సాయం అందిస్తారు. రాష్ట్ర రిజర్వు కోటాలో 43 వేల మందికి, మొత్తంగా 4 లక్షల మందికి గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయం అందనుంది. కలెక్టర్లు, కమిషనర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారు. మహిళల పేరు మీదే ఆర్థిక సాయం చేయనున్నారు. ఇందుకోసం లబ్ధిదారైన మహిళ పేరిట బ్యాంకు ఖాతా తెరవాలి. జన్‌ధన్ ఖాతాను వినియోగించవద్దని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండు గదులతో ఆర్‌సీసీ ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థికసాయం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇంటి బేస్ మెంట్ లెవెల్, రూఫ్ లెవెల్, స్లాబ్ ఇలా మూడు దశల్లో ప్రభుత్వం సాయం చేస్తుంది. ఆహార భద్రత కార్డు, సొంత స్థలం ఉన్న వారు ఈ పథకానికి అర్హులుగా ఉన్నారు. ఇప్పటికే ఆర్‌సీసీ ఇళ్లు ఉన్న వారికి, 59 ఉత్తర్వులు కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అనర్హులు. 4 లక్షల్లో ఒక్కో నియోజకవర్గానికి 3 వేల చొప్పున 119 నియోజకవర్గాల్లో ఇండ్లు నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తారు.



## అసత్య ప్రచారాలు నమ్మొద్దు గృహలక్ష్మి నిరంతర ప్రక్రియ

**జయభేరి, హైదరాబాద్ :**

గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. దరఖాస్తుల విషయంలో ప్రతిపక్షాలు, కొన్ని పత్రికలు అసత్య ప్రచారం చేస్తున్నాయని.. వాటిని నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఖాళీ స్థలం ఉన్న ఎవరైనా సరే గృహలక్ష్మి కింద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుదారులు తమ ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులు పంపించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు పూర్తయితే.. రెండో దశలో దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేదలు ఆందోళన చెందవద్దని.. దశలవారీగా ఇంటి నిర్మాణాల కోసమే ఈ పథకం అమలు చేస్తున్నామని చెప్పారు.

ఈ నెల 20వ తేదీలోగా గృహలక్ష్మి పథకం మొదటిదశ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తిచేసి లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. 10వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులకు మొదటి విడతలో అవకాశం కల్పిస్తారు. పదో తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులను రెండోవిడతలో పరిశీలించాలని నిర్ణయించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపికచేస్తారు. జిల్లా మంత్రి ఆమోదంతో లబ్ధిదారుల జాబితాను సిద్ధంచేస్తారు. కొన్ని జిల్లాల్లో 15వ తేదీలోగా దరఖాస్తుల ప్రక్రియ పూర్తిచేసి లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతుండగా, ఇందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**అర్హతలు, మార్గదర్శకాలు**

మహిళల పేరిటే గృహలక్ష్మి పథకం మంజూరవుతుంది. దరఖాస్తుదారులు తప్పనిసరిగా మహిళ అయి ఉండాలి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా స్థానికులై ఉండాలి. ఆధార్ లేదా ఓటరు గుర్తింపు కార్డులు కలిగి ఉండాలి. ఇంటి నిర్మాణానికి ఖాళీ స్థలం ఉండాలి. లబ్ధిదారుడు లేదా ఆ కుటుంబసభ్యుల పేరిట ఆహార భద్రత కార్డు ఉండాలి. దరఖాస్తుదారుడు దారిద్ర్యరేఖకు దిగువన ఉండాలి. బ్యాంకులో ప్రత్యేక ఖాతా తెరవాలి. తప్పనిసరిగా ప్రభుత్వ బ్యాంకు ఖాతానే ఉండాలి. జన్‌ధన్ ఖాతాను ఎట్టిపరిస్థితుల్లో ఉపయోగించరాదు. ఇప్పటికే ఆర్సీసీ చెత్తుతో ఇల్లు ఉన్నా,జీవో 59కింద లబ్ధిపొందినా ఈ పథకం వర్తించదు.

# అధ్వాన స్థితిలో ప్రభుత్వ పాఠశాలలు ఎంఈఓ ఆఫీస్ ని ముట్టడించిన రాగిడి

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం, ఉప్పల్ డివిజన్ లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీసును ముట్టడించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వందలాదిగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం, యువజన విభాగం కార్యకర్తలు నాయకులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఎంఈఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ ముట్టడి కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఉప్పల్ నియోజకవర్గంలో 10 డివిజన్లో సమస్యల సుడిగుండంలో సర్కారు బడులు కొట్టుమిట్టాడుతున్నాయి అని రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ విద్య ఉచితమని ఆర్భాటం చేసినప్పటికీ అనేక పాఠశాలలో ఇప్పటికీ అదనపు గదులు కొరత, ప్రహరీ లేకపోవడం, అవసరమైన కిచెన్ షెడ్లు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు, తీవ్రమైన ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యకు విఘాతం కలుగుతుందని, ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేయిస్తుందని మంత్రుల నుండి ఎమ్మెల్యేల వరకు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్ప క్షేత్రస్థాయిలో మౌలిక వస్తువులు కల్పనతో పాటు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పడమే తప్ప ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు కావున వెంటనే ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి డిగ్రీ కళాశాలకు సొంత బిల్డింగ్ నిర్మాణం చేయాలని రాగిడి లక్ష్మారెడ్డి డిమాండ్ చేయడం జరిగింది. ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదులు లేక షిఫ్టులవారీగా విద్యార్థులకు బోధన అందించవలసి వస్తున్న దుస్థితి, కంప్యూటర్, ప్రాక్టికల్ ల్యాబ్లు లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న విద్యార్థిని విద్యార్థులు కనీసం మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితిలో డిగ్రీ ప్రభుత్వ కళాశాల.



ఉపాధ్యాయులు లేకుండా ఏ విధంగా నాణ్యమైన విద్య అందుతుందో అర్థం కావడం లేదు కంప్యూటర్ యుగంలో దూసుకుపోతున్న గొప్పలే తప్ప వసతుల కల్పనలో వెనుకబడ్డ ప్రభుత్వం. మండలం ఎడ్యుకేషన్ ఆఫీసర్ కి మెమొరం అందజేసిన రాగిడి లక్ష్మారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో కల్పించాల్సిన మౌలిక వసతులు. విద్యార్థులకు నోటుబుక్కు పాఠ్యపుస్తకాలు యూనిఫాం అందజేయాలి. విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం కల్పించాలి. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ మరియు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలి. పాఠశాలలో సరియైన టాయిలెట్లు నిర్మించాలి. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన సిబ్బందిని నియమించాలి. పాఠశాలలో సరియైన ఇతర సిబ్బందిని నియమించాలి. వెంటనే పైన తెలుపబడిన మౌలిక వసతులు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని లేని ఎడల పెద్ద ఎత్తున డీఈఓ ఆఫీసును, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాగిడి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ శెట్టి, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, టి పి సి సి మైనారిటీ జనరల్ సెక్రెటరీ షేక్ మదర్ వలి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, పలకల నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాచారం ఇన్చార్జి మేడల మల్లికార్జున గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ గణేష్ నాయక్, భాను గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, నీరజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భద్రయ్య, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ సాయిబాబా, రాజు నాయక్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సాల్మన్ బాబు, మురళీకృష్ణ ముదిరాజ్, శ్యాం కుమార్, ముజీబ్, యువజన విభాగం నాయకుడు ప్రేమ్ గౌడ్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ధర్మేంద్ర నాయక్ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వాసు నాయక్, ఎన్ ఎస్ యు ఐ వినయ్, వంజరి మల్లికార్జున్, అభినవ్ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ బొట్టు వెంకటరెడ్డి, శ్రావణ్ కుమార్, కరుణాకర్, అమరేందర్, కడమంచి వెంకటేష్, విన్ను, నవీన్, జనార్ధన్, రంగా, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కప్పర సాయి గౌడ్, బాలరాజ్ గౌడ్, ఎండి రిజ్వాన్, దిలీప్ శంకర్, టిల్లు ముదిరాజ్, మల్లాపూర్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోహర్, ఖదీర్, పెద్దిరెడ్డి, ఆంజనేయులు, సాయిరాం, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, మల్లేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ మైనారిటీస్ వైస్ చైర్మన్ జైరుద్దీన్, గొల్లూరి ప్రభాకర్, గ్యర కిరణ్, సాయి సాదినేని, రాకేష్, సాయి రెడ్డి, జగన్, యూసఫ్, మంజుల, మునిబేగం, లీలావతి, సుజాత నాయక్, లక్ష్మి, అల్లు, మాజీద్ అజీజ్, మదన్, రాహుల్ గౌడ్, సన్నీ గౌడ్, బన్నీ గౌడ్, అజయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరు భాద్యతగా చెట్లను పెంచాలి

## కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో గల 23వ వార్డులో హరితహారం కార్యక్రమంలో భాగంగా స్థానిక కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ... హరిత తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతోన్న హరితహారం కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం వల్ల రాష్ట్రంలో కాలుష్యం తగ్గి వర్షాలు సమృద్ధిగ కురుస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం పచ్చదనం పెంచాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పిలుపునిచ్చారు. చెట్లను పెంచడం వల్ల వాతావరణం కాలుష్యం కాకుండా మనల్ని కాపాడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు భాద్యతగ తీసుకొని మొక్కలు పెంచిచే కాలుష్యం పెరగకుండా ఉంటుందన్నారు. ఇప్పుడు మనం పెంచే మొక్కల వల్ల తరువాత వచ్చే తరాణికి కాలుష్యం లేకుండా మంచి వాతావరణాన్ని ఇచ్చినవాల్లం అవుతామని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, ప్రియాంక, ఆర్పీలు బాలమణి, అనిత మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది మహిళలు 23వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# టీఆర్టీ నోటిఫికేషన్ ఎప్పుడు

**హైదరాబాద్, ఆగస్టు9**

తెలంగాణలో వరుస ఉద్యోగాల నోటిఫికేషన్లతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. టీఎస్పీఎస్సీ, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు, ఇతర బోర్డులు వేలాది సంఖ్యలో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, పరీక్షలతో దూసుకెళ్తున్నాయి. అలాగే ప్రభుత్వ ఉద్యోగాల్లో కీలకమైన విద్యాశాఖలో అయితే టీచర్ల ఖాళీలు కూడా కోకొల్లలు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులకు ఖాళీలు ఉన్నాయి. దీంతో ఎన్నికల ముందు టీచర్ రిక్రూట్ మెంట్ టెస్ట్ (TRT) నోటిఫికేషన్ వస్తుందని అంతా ఆశగా ఎదురు చూశారు. కానీ ఇటీవల కెబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయంతో అంతా అవాక్కయ్యారు. గతేడాది టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (TET)ని నిర్వహించిన ప్రభుత్వం అందులోనే పాసైన వారికి లైఫ్ లాంగ్ వ్యాలిడిటీ ఇచ్చారు. అందులో లక్ష మందికి పైగా అభ్యర్థులు అర్హత సాధించారు. ఇక అంతకు ముందే అర్హత సాధించిన వారితో కలుపుకుంటే కొన్ని లక్షల్లో నిరుద్యోగులు టీచర్ రిక్రూట్ మెంట్ టెస్ట్ కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

కానీ ఇంతలోనే టీచర్ పోస్టుల భర్తీకి అడ్డంకులు ఉన్నాయని పేర్కొంటూ.. మరోసారి టెట్ నిర్వహణకే కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 1న టెట్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఆగస్టు 16 వరకు అప్లై చేసే గడువు ఇచ్చారు. ఈ మేరకు సెప్టెంబర్ 15న టెట్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. అలాగే ఈ టెట్ పరీక్షా ఫలితాలను సెప్టెంబర్ 27న విడుదల చేయనున్నారు. దీంతో మరో లక్ష మందికి పైగా అభ్యర్థులు టీఆర్టీ కోసం రెడీ కానున్నారు.కొత్తగా టెట్ నిర్వహణతో ఈ ఏడాది ఉపాధ్యాయ భర్తీల నియామకం లేనట్టేనని తేలిపోయింది. మరో రెండు నెలల్లో ఎన్నికల కోడ్ కూడా రానుండటంతో ఇప్పట్లో టీఆర్టీ నోటిఫికేషన్ లేదని అభ్యర్థులు మరింత నైరాశ్యంలో మునిగిపోయారు. అలాగే వచ్చే ఏడాది సమ్మర్‌లో పార్లమెంట్ ఎన్నికల రానున్నాయి. దీంతో వచ్చే ఏడాది చివరి వరకు ఉపాధ్యాయ నియమాకాలు ఉండవని కూడా స్పష్టం అవుతుంది.

2015లో టెట్ పరీక్ష నిర్వహించిన ప్రభుత్వం.. 2017లో ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్‌టీ) నిర్వహించి నియామకాలు చేపట్టింది. తర్వాత ఏడేళ్లకు, అంటే గతేడాది మళ్లీ టెట్ పరీక్ష నిర్వహించింది.


మళ్లీ టెట్‌కే మొగ్గు చూపిన ప్రభుత్వం టీఆర్‌టీ నిర్వహించి ఆరేళ్లు అవుతున్నా నియమాకం చేపట్టడం లేదని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. మరికొన్ని నెలల్లో వరుసగా ఎన్నికల నోటిఫికేషన్‌లు రానున్న నేపథ్యంలో ఉపాధ్యాయ నియామకాల నోటిఫికేషన్ ఇప్పట్లో వెలువడే అవకాశం లేదని భావిస్తున్నారు. నిరుద్యోగులు మాత్రం టీఆర్‌టీ త్వరగా నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని కోరుతున్నారు



# దివ్యాంగులకు మెగా జాబ్ మేళా

**జయభేరి, హైదరాబాద్ :**

నిరుద్యోగ యువతీ యువకులు, దివ్యాంగులు ఈనెల 17వ తేదీన గోషామహల్ ఇందిరా ప్రియదర్శిని మహిళా కళాశాల వేదికగా నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని టెరెన్ సంస్థ ప్రతినిధి నోముల మధు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా నోముల మధు మాట్లాడుతూ... నిరుద్యోగ యువతీ యువకులు, దివ్యాంగులు మూడు బయోడేటా కాపీలు, ప్రభుత్వం జారీ చేసిన ఐడి కార్డు, విద్యా ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకొని జాబ్ మేళాకు హాజరు కావాలని తెలియజేశారు. దివ్యాంగులు ఎవరైనా ఉంటే ప్రభుత్వం జారీ చేసే సదరం సర్టిఫికెట్ తో జాబ్ మేళాకు హాజరై ఉపాధిని చేజిక్కించుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 7780567547, 8074819404 నెంబర్లకు సంపాదించాలని సూచించారు.



# ఇంజనీరింగ్ లో మిగిలిపోయిన 19 వేల సీట్లు

**హైదరాబాద్, ఆగస్టు9 :**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో ఎంసెట్ కౌన్సెలింగ్ జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఎంసెట్ కౌన్సెలింగ్ తుది దశకు చేరుకుంది. కన్వీనర్ కోటా కింద తుదిదశ ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు జరగనుంది. మొత్తం 19 వేల సీట్లను వివిధ బ్రాంచులకు కేటాయించాల్సి ఉంది. కన్వీనర్ కోటా కింద 82,666 ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో తొలి విడతలో 70,665 మందికి సీట్లు కేటాయించారు. తొలి విడత కౌన్సెలింగ్‌లో మిగిలిన 12,013 సీట్లతోపాటు రిపోర్టు చేయకపోవడం వల్ల మిగిలిపోయిన 18 వేల సీట్లతో కలిపి మొత్తం 30,013 సీట్లను రెండో విడతలో కేటాయించారు. ఐతే రెండో విడత కౌన్సెలింగ్‌లోనూ 12 వేల సీట్లు మిగిలిపోయాయి. రెండో విడతలో సీట్లు పొందినా 7 వేల మంది వరకూ విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరలేదు. దీంతో తుది విడత కౌన్సెలింగ్‌కు మొత్తం 19 వేల వరకూ సీట్లు ఖాళీగా ఉన్నాయి. తాజాగా జరిగిన తుది విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 10 నుంచి 12లోగా సంబంధిత కాలేజీల్లో స్వయంగా రిపోర్టు చేయాల్సి ఉంటుంది. లేదంటే సీటు రద్దవుతుంది. తుది విడతలో మిగిలిపోయిన సీట్లకు ఆగస్టు 17 నుంచి ప్రత్యేక కౌన్సెలింగ్ జరగనుంది.జోసా కౌన్సెలింగ్‌లో ఎన్ఐటీ, ఐఐటీ సీట్ల కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తయ్యింది. కాబట్టి వాటిల్లో సీట్లు పొందని వారికి ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందే అవకాశం ఉంటుంది. స్పెషల్ కౌన్సెలింగ్ ఆప్షన్ల ప్రక్రియ పూర్తయ్యాక ఆగస్టు 23న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందినవారు ఆగస్టు 25లోగా కాలేజీల్లో నేరుగా రిపోర్టు చేయాలి. ఒక కాలేజీలో తుది విడత కౌన్సెలింగ్‌లో ఏదైనా బ్రాంచీలో సీటు వచ్చి ప్రత్యేక కౌన్సెలింగ్‌లో వేరొక బ్రాంచీలో సీటు వస్తే కేటాయింపు పత్రాన్ని సమర్పించి సీటు మార్పించు కోవాలి. అప్పటికే వేరే కాలేజీలో సీటు వచ్చి ఉంటే అక్కడ టీసీ, సర్టిఫికెట్లను తీసుకుని ప్రత్యేక కౌన్సెలింగ్‌లో సీటు వచ్చిన కాలేజీలో ఈ నెల 25లోగా రిపోర్టు చేయాలి.ఇక యాజమాన్య కోటా సీట్ల కేటాయింపుపై ఉన్నత విద్యామండలి దృష్టిసారించింది. ప్రత్యేక కౌన్సెలింగ్ పూర్తయ్యేలోగా యాజమాన్య కోటా సీట్లకు సంబంధించిన వివరాలను ప్రైవేటు కాలేజీలకు పంపించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి కాలేజీలోనూ 30 శాతం యాజమాన్య కోటా ఉంటుంది కాబట్టి వీటిల్లో 15 శాతం సీట్లను నిబంధనల ప్రకారం భర్తీ చేయాలి. మిగిలిన 15 శాతం సీట్లను ఎన్ఆర్ఐ సిఫార్సులకు కేటాయిస్తారు. జేఈఈ, ఎంసెట్ ర్యాంకు, ఇంటర్ మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు.

# హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు



**గూడూరు :**

గూడూరు శ్రీ పొట్టి శ్రీరాములు పార్క్ వద్ద ఈనెల నాలుగో తేదీన జరిగిన హత్య కేసులో ముద్దాయిలను పోలీసులు అరెస్టు చేసారు. గూడూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... గూడూరు అరుంధతి వాడకు చెందిన గొల్లపూడి వెంకయ్య ను ఈ నెల నాలుగవ తారీఖున పథకం ప్రకారమే అత్యంత దారుణంగా కొందరు వ్యక్తులు హత్య చేశారు. మృతుడు భార్య కొల్లపూడి కల్పన గూడూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసారు. ఇదేక్రమంలో సుమారుగా ఒక నెలక్రితం మృతుడు కొల్లపూడి వెంకయ్య, తన అన్న కొడుకు కొల్లపూడి వెంకటేష్ అలియాస్ ఏడుకొండలు ని ఆస్తి విషయమై గొడవపడి కత్తి తో గాయపరిచాడు. అది మనసులో పెట్టుకొని వెంకటేష్, తన బాబాయ్ వరుస అయిన వెంకయ్య ను ఎలాగైనా హతమార్చాలి అనుకొని తన స్నేహితులు బిరుదవోలు నాని, గుండుపాక రవితేజ, గుర్రం చిన్న, వేసుపాక పెంచలయ్య, కొల్లపూడి తిరుపతయ్య లతో కలిసి, తన బాబాయ్ ని చంపాలని వుంది అని చెప్పాడు. బిరుదవోలు నాని కూడా, నన్ను ,కొల్లపూడి వెంకయ్య మహిళ తో అక్రమ సంబంధం పెట్టుకున్నాననే అనుమానం తో తరచూ బెదిరిస్తున్నాడని, నాకు కూడా అతనిని చంపాలని వుంది అని చెప్పాడు. దాంతో ముద్దాయిలందరూ కలిసి ఈ నెల నాలుగో తేదీన రాత్రి పది గంటల సమయంలో గొల్లపూడి వెంకయ్య శ్రీ పొట్టి శ్రీరాములు పార్కు దగ్గర ఉన్నాడని తెలియడంతో పథకం ప్రకారం అక్కడికి వెళ్లి కంటిలో కారం చల్లి కత్తులతో నరికి అతికిరాతకంగా నరికి హత్య చేశారు. ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరపరిచి రిమాండ్ కి తరలిస్తున్నామని అయన వెల్లడించారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

# ఆధునిక సామాజిక మత సంస్కర్త రాజా రామ్మోహన్ రాయ్

**న్యూ డిల్లీ ఆగష్టు 9**

ఆధునిక భారతదేశంలో సామాజిక మత సంస్కరణల కోసం పాటుపడిన మొదటి వ్యక్తి రాజా రామ్మోహన్ రాయ్. అందుకే ఆయనను 'భారతదేశపు మొదటి ఆధునికుడు'గా పరిగణిస్తారు. రాయ్ 1772లో పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీలో జన్మించాడు. చిన్నప్పటి నుంచే ఆయన స్వేచ్ఛగా, హేతుబద్ధంగా ఆలోచించేవాడు. హిందు, మహమ్మదీయ, క్రైస్తవ మతగ్రంథాలను క్షుణ్ణంగా చదివాడు. బెంగాలీ, ఇంగ్లీష్, సంస్కృతం, పర్షియన్, అరబీ, ఫ్రెంచ్, లాటిన్, గ్రీక్, హీబ్రూ తదితర భాషలు ఆయనకు కరతలామలకం. 1815లో ఆత్మీయ సభ స్థాపించాడు. ఇదే 1828లో బ్రహ్మసభగా పరివర్తన చెందింది. దేవుడు ఒక్కడే అని రాయ్ బోధించాడు. ఉపనిషత్తులు, బైబిల్, ఖురాన్ ఆధారంగా తన బోధనలను ప్రచారం చేశాడు. రాయ్ అనంతరం మహర్షి దేవేంద్రనాథ్ టాగూర్ బ్రహ్మసభ పేరును బ్రహ్మసమాజంగా మార్చాడు. రాయ్ కృషి వల్లే అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ విలియం బెంటింక్ 1829లో సతీ సహగమన నిషేధ చట్టం అమలులోకి తెచ్చాడు. దీనితోపాటు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలకు అనుకూలంగా, ఆస్తిలో మహిళలకు హక్కుల కోసం పోరాడాడు. భారతీయ సమాజానికి కుల వ్యవస్థ ఆటంకమని రాయ్ భావించాడు. సర్వమానవ సమానత్వాన్ని కోరుకున్నాడు. ఆధునిక విద్యా విధానం ప్రవేశ పెట్టడానికి కృషిచేశాడు. 1817లో డేవిడ్ హేర్‌తో కలిసి హిందూ కాలేజీని స్థాపించాడు. బాలికల విద్య కోసం పాఠశాలలు ఏర్పాటుచేశాడు. పత్రికా రంగంలోనూ రాయ్ తనదైన ముద్రవేశాడు. తొలి బెంగాలీ వారపత్రిక సంవాద్ కౌముది ప్రారంభించాడు. పత్రికా స్వేచ్ఛ కోసం గొంతెత్తాడు. రాయ్ 1833లో ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో మరణించాడు.



# బెంగళూరు వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ను పుట్టపర్తి లో ఆపాలి

**న్యూ డిల్లీ ఆగష్టు 9**

కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను పార్లమెంట్ కార్యాలయంలో ఉప్పల్ బిజెపి మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కలిసారు. ఈ సందర్భంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని రాబోయే రెండు మాసములలో అవి పూర్తి అవుతాయని మంత్రి తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇది అతి పెద్ద చర్లపల్లి టెర్మినల్. దీని ప్రారంభోత్సవానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ వస్తారు అని రైల్వే మంత్రి గారు హామీ ఇచ్చినట్లు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ తెలిపారు. సికింద్రాబాద్ బెంగళూరు వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ను పుట్టపర్తి లో ఆపాలని శ్రీ సత్యసాయిబాబా భక్తులు కోరుతున్నారని రైల్వే మంత్రిగారికి తెలియజేసిన పిమ్మట అందుకు మంత్రి సమ్మతం తెలియజేసినట్లు ప్రభాకర్ తెలిపారు.

# రాహుల్ గాంధీ మహిళా ఎంపీలకు ఫ్లైయింగ్ కిస్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9**

రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్ తన ప్రసంగాన్ని ముగించే ముందు మహిళా ఎంపీలకు ఫ్లైయింగ్ కిస్ ఇచ్చారని ఆరోపించారు. ఈ వైఖరిని ఖండిస్తున్నానని మండి పడ్డారు. దేశ చరిత్రలోనే పార్లమెంట్‌లో ఇలాంటి సంఘటన జరగలేదని అసహనం వ్యక్తం చేశారు. సభను విడిచి వెళ్లే ముందు రాహుల్ ఇలా చేశారని ఆరోపించారు. "నేనో విషయాన్ని ఖండిస్తున్నాను. పార్లమెంట్‌లో మాట్లాడేందుకు రాహుల్‌కి అవకాశమిస్తే వెళ్లిపోయే ముందు అభ్యంతరకరంగా ప్రవర్తించారు. ఆడవాళ్లను గౌరవించని వాళ్లే ఇలా ప్రవర్తిస్తారు. మహిళా ఎంపీలు కూర్చున్నవైపు చూస్తూ ఫ్లైయింగ్ కిస్ ఇచ్చారు. పార్లమెంట్‌లో ఓ ఎంపీ ఇలా చేయడం మన దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేదు"బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా కూడా రాహుల్‌పై మండి పడ్డారు. ఇది సిగ్గు చేటు అంటూ విమర్శించారు. గతంలో కన్ను కొట్టారు. ఇప్పుడు ఫ్లైయింగ్ కిస్ ఇచ్చారు. రాహుల్ గాంధీ వైఖరి సిగ్గు చేటు. మహిళల గురించి అంత గొప్పగా మాట్లాడి చివరకు ఇలా చేయడమేంటి..? ఇది మహిళలను అవమానించడం కాదా..?"కేంద్రమంత్రి శోభా కరండ్లజే లోక్‌సభ స్పీకర్‌కి రాహుల్‌పై ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీ అభ్యంతరకరంగా ప్రవర్తించారని కంప్లెయింట్ ఇచ్చారు. ఈ లెటర్‌పై బీజేపీ మహిళా ఎంపీలు సంతకాలు చేశారు.

# రాహుల్ కు స్మృతి ఇరానీ కౌంటర్

**న్యూఢిల్లీ, ఆగస్టు9 :**

మణిపూర్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ బుధవారం లోక్‌సభలో కౌంటర్ ఇచ్చారు. భారత హత్య' అంటూ పార్లమెంటులో ఒకరు మాట్లాడడం ఇదే తొలిసారి అని, సభలో రాహుల్ గాంధీ తీరును తాను ఖండిస్తున్నానని ఇరానీ ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో బీజేపీ భరత్‌ను హత్య చేసిందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ హత్య అంటే కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరుస్తున్నారని మండిపడ్డారు. మణిపుర్ మన దేశంలో భాగం.. ఎవరూ విడదీయలేరని స్మృతి ఇరానీ అన్నారు. దేశంలో అవినీతిని పెంచి పోషించింది కాంగ్రెస్ పార్టీయే అంటూ విమర్శించారు. మహిళలపై అత్యాచారాలు యూపీఏ హయాంలో చాలా జరిగాయన్నారు. రాజస్థాన్ బాలికపై గ్యాంగ్ రేప్ చేసి.. ముక్కలుగా నరికేశారని.. ఆర్టికల్ 370 రద్దు వల్లనే రాహుల్ పాదయాత్ర చేయగలిగారని గుర్తు చేశారు. ఆర్టికల్ 370 మళ్లీ తెస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. కశ్మీర్ పండితులకు జరిగిన అన్యాయాలు రాహుల్‌కు కనిపించవా.. అంటూ స్మృతి ఇరానీ ప్రశ్నించారు. కశ్మీర్ మహిళలకు జరిగిన అన్యాయాలు రాహుల్‌కు కనిపించవా అంటూ మండిపడ్డారు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.మణిపూర్‌లో హింసాకాండపై బిజెపికి వ్యతిరేకంగా దాడి చేసిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ఈశాన్య రాష్ట్రంలో తమ రాజకీయాలు భారత్ హత్య చేశారని, అధికార పార్టీ సభ్యులను "ద్రోహులు" అని ఆరోపించారు. మీరు భారతదేశం కాదు.. భారతదేశం యోగ్యతను నమ్ముతుంది. రాజవంశాలను కాదు, ఈ రోజు మీలాంటి వారు బ్రిటిష్ వారికి చెప్పిన వాటిని గుర్తుంచుకోవాలి - క్విట్ ఇండియా. అవినీతి క్విట్ ఇండియా, రాజవంశం క్విట్ ఇండియా. మెరిట్ ఇప్పుడు ఇండియాలో చోటు దక్కించుకుంది..." అని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అన్నారు.2019 ఎన్నికల సమయంలో అమేథీ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ నేతను ఓడించిన స్మృతి ఇరానీ రాహుల్ గాంధీ ప్రసంగంపై స్పందిస్తూ.. 'భారత్ హత్యపై రాహుల్ గాంధీ మాట్లాడినప్పుడు కాంగ్రెస్ నేతలు చప్పట్లు కొట్టడం, డెస్క్‌లు కొట్టడం దేశం మొత్తం చూసింది' అని అన్నారు.

# రాజస్థాన్ లో 3 రథయాత్రలు

**జైపూర్, ఆగస్టు 9, (న్యూస్ పల్స్)**



మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుపుకోనున్న 5 రాష్ట్రాల్లో గెలుపు కోసం భారతీయ జనతా పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఆయా రాష్ట్రాల్లోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఎక్కడికక్కడ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. ఈ క్రమంలో రాజస్థాన్‌లో రథయాత్రకు కాషాయపార్టీ శ్రీకారం చుట్టింది. ఒకప్పుడు బీజేపీని దేశవ్యాప్తంగా విస్తరించే క్రమంలో అగ్ర నేత లాల్ కృష్ణ అద్వాణీ చేపట్టిన రథయాత్ర ఆ పార్టీకి ఎంత మైలేజి తెచ్చిపెట్టిందో అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కూడా అదే పంథాలో ఒక రాష్ట్రంలో ఏకంగా మూడు రథయాత్రలు చేపట్టేలా కసరత్తు చేస్తోంది. రాష్ట్రానికి చెందిన ముగ్గురు అగ్రనేతలు మూడు దిక్కులా ఈ రథాలను పరుగులు తీయించనున్నారు. రాష్ట్రమంతటా చుట్టేసి, మూడు రథాలు రాష్ట్ర రాజధాని జైపూర్‌కు చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రథయాత్ర ముగింపును ఒక గ్రాండ్ ఈవెంట్‌లా నిర్వహించాలని, ఆ సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యేలా కసరత్తు చేస్తున్నారు. రాజస్థాన్ సహా అసెంబ్లీ ఎన్నికలు ఎదుర్కోనున్న మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి గెలుపు కీలకంగా మారింది. ఈ మధ్యనే జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం కమలనాథులకు చేదు పాఠంగా మిగిలింది. అంక గణితం ప్రకారం చూస్తే ఆ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతంలో పెద్దగా తేడా ఏమీ రాలేదు. అటూ ఇటూగా గత ఎన్నికల్లో సాధించినన్ని ఓట్లు వచ్చాయి. కాకపోతే జనతాదళ్ (సెక్యులర్) బలహీనపడడం వల్ల ఆ పార్టీ ఓటుబ్యాంకు నుంచి 5 శాతం మేర కాంగ్రెస్‌కు అదనంగా వచ్చి చేరడంతో ఫలితాలు పూర్తిగా తారుమారయ్యాయి. ఎన్నికల లెక్కల్లో అంతిమంగా జనం చూసేది గెలుపు, ఓటములనే. కారణాలను విశ్లేషించుకోవాల్సింది రాజకీయ పార్టీలే. ఈ ఓటమి నేర్పిన పాఠంతో వెనువెంటనే జేడీ(ఎస్)తో చెలిమి యత్నాలను కమలనాథులు ప్రారంభించారు. ఈ ఎన్నికల్లో ఓటమి ప్రభావం.. ఆ రాష్ట్రానికి మాత్రమే పరిమితం కాలేదు. అప్పటి వరకు పొరుగునే ఉన్న తెలంగాణలో క్రమక్రమంగా పెరుగుతూ వచ్చిన పార్టీ గ్రాఫ్ కాస్తా ఒక్కసారిగా తిరోగమనం బాట పట్టింది. అప్పటి వరకు వరుస పరాజయాలు ఎదుర్కొంటూ వచ్చిన కాంగ్రెస్ పని ఇక అయిపోయినట్టే అన్న దశలో కర్ణాటక అందించిన తిరుగులేని విజయం, ఆ పార్టీలో నూతనోత్సాహాన్ని, ఉత్తేజాన్ని కలిగించింది. దేశవ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు కూడా చకచకా మారిపోయాయి. ఈ పరిస్థితుల్లో ఇకపై జరిగే ఏ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలనూ బీజేపీ తేలిగ్గా తీసుకోవడం లేదుగతంలోనూ సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు, అంటే 2018 చివర్లో చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ సమయానికి మూడు రాష్ట్రాల్లో బీజేపీయే అధికారంలో ఉంది. చత్తీస్‌గఢ్‌లో రమణ్ సింగ్, మధ్యప్రదేశ్‌లో శివరాజ్ సింగ్ చౌహాన్ మూడు పర్యాయాలు ముఖ్యమంత్రులుగా కొనసాగుతూ వచ్చారు. రాజస్థాన్‌లో వసుంధర రాజే సీఎంగా ఉన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు రాష్ట్రాల్లో బీజేపీ పరాజయం పాలైంది. మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది (మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాదిత్య సింధియా వర్గం చీలిక కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోయి, మళ్లీ శివరాజ్ సీఎం అయ్యారు). అసెంబ్లీ ఎన్నికలు జరిగిన కొద్ది నెలలకే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం పూర్తి భిన్నమైన ఫలితాలు వచ్చాయి. చత్తీస్‌గఢ్‌లో 11 లోక్‌సభ స్థానాలకు బీజేపీ 9 గెలుచుకోగా, కాంగ్రెస్ 2 మాత్రమే గెలుచుకుంది. మధ్యప్రదేశ్‌లో 29 స్థానాలకు బీజేపీ 28 గెలుచుకోగా, కాంగ్రెస్ 1 సీటుకే పరిమితమైంది. రాజస్థాన్‌లోని 25 స్థానాలకు 24 బీజేపీ గెలుచుకోగా, మిగిలిన 1 స్థానంలో బీజేపీ మిత్రపక్షం, ఎన్డీఏ కూటమి భాగస్వామి అయిన రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ (ఆర్ఎల్పీ) గెలుచుకుంది. అంటే 25కి 25 సాధించి క్లీన్ స్వీప్ చేసింది. ఆ రాష్ట్రాల ఓటర్లు అసెంబ్లీ ఎన్నికలకు, లోక్‌సభ ఎన్నికలకు స్పష్టమైన తేడాను ప్రదర్శించారు. జాతీయ స్థాయిలో తాము ప్రధాని మోదీకే ఓటేస్తామని, రాష్ట్రస్థాయికి వచ్చేసరికి మాత్రం తమ స్థానిక పరిస్థితులు, స్థానిక ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని ఓటు వేస్తున్నారని స్పష్టమైంది. అందుకే బీజేపీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికాంశాలకే ప్రాధాన్యతనిస్తూ ఓటర్ల మనసు గెలుచుకునే ప్రయత్నాలు చేస్తోంది.

# గుజరాత్ నుంచి రాహుల్ జోడో యాత్ర

**న్యూఢిల్లీ, ఆగస్టు 9, (న్యూస్ పల్స్)**



రెండో విడత 'భారత్ జోడో యాత్ర' కు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తొలి విడతలో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కొనసాగిన విషయం తెలిసిందే. రెండో విడత 'భారత్ జోడో యాత్ర' కు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తొలి విడతలో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కొనసాగిన విషయం తెలిసిందే. రెండో విడతలో ఈ భారత్ జోడో యాత్ర గుజరాత్ నుంచి ప్రారంభమై మేఘాలయ వరకు కొనసాగనుంది. ఈ విషయాన్ని మహారాష్ట్ర కాంగ్రెస్ నేత నానా పటోలే వెల్లడించారు. రెండో విడత భారత్ జోడో యాత్రకు సమాంతరంగా మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ పాద యాత్ర నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.రాహుల్ గాంధీ రెండో విడత భారత్ జోడో యాత్రను చేపట్టనున్నారన్న విషయాన్ని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరామ్ రమేశ్ వెల్లడించారు. ఈ యాత్ర గుజరాత్‌లో మహాత్మా గాంధీ జన్మస్థలమైన పోర్ బందర్ నుంచి ప్రారంభమవుతుందని, అరుణాచల్ ప్రదేశ్ లోని పాసిఘాట్ వరకు ఈ యాత్ర కొనసాగుతుందని ఆయన గతంలో ప్రకటించారు. అయితే, రెండో విడత పాదయాత్రపై ఆ తరువాత పార్టీ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఇప్పుడు కూడా పార్టీ అగ్ర నాయకత్వం నుంచి కాకుండా, మహారాష్ట్ర లో కాంగ్రెస్ నాయకుడు నానా పటొలే నుంచి ఈ సమాచారం బయటకు రావడం విశేషం. ఈ యాత్ర ఎప్పుడు ప్రారంభమవుతుంది?, ఏ రాష్ట్రాల నుంచి వెళ్తుంది?, ఎక్కడ ముగుస్తుంది? అనే వివరాలు ఇంకా వెల్లడికాలేదు. ఈ వివరాలతో పాటు పాద యాత్ర రూట్ మ్యాప్ పై కాంగ్రెస్ పార్టీలో కసరత్తు కొనసాగుతున్నట్లు సమాచారం.

తొలి విడత భారత్ జోడో యాత్ర గత సంవత్సరం సెప్టెంబర్ లో దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల గూండా 130 రోజులకు పైగా 4 వేల కిలోమీటర్లకు పైగా ఈ పాదయాత్ర కొనసాగింది. చివరకు జమ్మూ కశ్మీర్ లోని శ్రీనగర్ లో ముగిసింది. ఈ యాత్రలో వివిధ ప్రాంతాలు, వర్గాలు, సామాజిక నేపథ్యాలున్న ప్రజలతో రాహుల్ గాంధీ మమేకమయ్యారుగుజరాత్ నుంచి రాహుల్ గాంధీ తన రెండో విడత భారత్ జోడో యాత్ర ను ప్రారంభించాలని కోరుతున్నామని, ఆయనకు స్వాగతం చెబుతున్నామని గుజరాత్ కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ల గడ్డ నుంచి ఈ యాత్ర ప్రారంభం కావాలని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. 'రెండో విడత యాత్ర గుజరాత్ నుంచే ప్రారంభం కావాలి. ఈ విషయంపై పార్టీ అగ్ర నాయకత్వం కసరత్తు చేస్తోంది' అని గుజరాత్ కాంగ్రెస్ నేత అమిత్ చావ్డా వెల్లడించారు.

# 45 శాతానికి చేరనున్న డీఏ

**న్యూఢిల్లీ, ఆగస్టు 9 :**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏను 45శాతానికి పెంచాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై ఓ ప్రకటన వెలువడే అవకాశం ఉంది.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలోనే ఓ గుడ్ న్యూస్ అందే అవకాశం ఉంది! డీఏ (డియర్నెస్ అలోవెన్స్)ను 45శాతానికి పెంచేందుకు కేంద్రం నిర్ణయించినట్టు సమాచారం. ఈ నిర్ణయంతో కోటి కన్నా ఎక్కువమంది ఉద్యోగులు, పింఛనుదారులు లబ్ధిపొందుతారని సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.లేబర్ బ్యూరో ప్రతినెల విడుదల చేసే సీపీఐడబ్ల్యూ (కన్జ్యూమర్ ప్రైజ్ ఇండెక్స్ ఇండస్ట్రియల్ వర్కర్స్) ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగుల డీఏను నిర్ణయిస్తుంది కేంద్రం. ఇందుకోసం ప్రత్యేక ఫార్ములా ఉంటుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ 42శాతంగా ఉంది. త్వరలోనే ఇది 45శాతానికి పెంచాలని కేంద్రం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఎప్పుడు ప్రకటించినా.. సంబంధిత డీఏ హైక్, 2023 ఇది 2023 జనవరి 1 నుంచి వర్తిస్తుందని వెల్లడించింది. నాడు.. 4 పర్సెంటేజ్ పాయింట్లను పెంచింది.నిత్యం పెరుగుతున్న ధరలకు పరిహారంగా ఉద్యోగులకు తరచూ డీఏను పెంచుతుంటాయి ప్రభుత్వాలు. డీఏ పెంపునకు సంబంధించి, కేంద్ర ఆర్థికశాఖ లోని ఖర్చుల విభాగం.. ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుని ఓ ప్రదిపాదన చేస్తుంది. ఆ ప్రతిపాదన కేంద్ర కేబినెట్ ముందుకు వెళుతుంది. కేబినెట్ ఆమోద ముద్ర వేసిన తర్వాత.. డీఏ హైక్ అమల్లోకి వస్తుంది.ఈసారి డీఏను 45శాతానికి పెంచుతున్నట్టు వస్తున్న వార్తలపై ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ శివ గోపాల్ మిశ్రా స్పందించారు"2023 జూన్కు చెందిన సీపీఐ డేటాను జులై 31న పబ్లిష్ చేశారు. కానీ 3 పర్సెంటేజ్ పాయింట్లు ఉండొచ్చని తెలుస్తోంది. అంటే డీఏ 45శాతానికి చేరుతుంది," అని మిశ్రా అన్నారు

# మణిపూర్ లో భరతమాతను చంపేశారు

**న్యూఢిల్లీ, ఆగస్టు9**



ఎంపీ సభ్యత్వం పునరుద్ధరించిన తరవాత రాహుల్ గాంధీ తొలిసారి పార్లమెంట్‌లో ప్రసంగించారు. తన సభ్యత్వాన్ని రీస్టోర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదానీ వ్యవహారంపై మాట్లాడనంటూ బీజేపీపై సెటైర్లు వేశారు. ఇదే క్రమంలోనే అవిశ్వాస తీర్మానంపై మాట్లాడిన రాహుల్ గాంధీ...ముందుగా భారత్ జోడో యాత్ర గురించి మాట్లాడారు. తన యాత్ర ఇంకా ముగిసిపోలేదని, రెండోసారి యాత్ర నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు."లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించినందుకు స్పీకర్ గారికి ధన్యవాదాలు. నేను చివరిసారి మాట్లాడినప్పుడు మిమ్మల్ని బాగా ఇబ్బంది పెట్టి ఉంటాను. ఎందుకంటే నేను అప్పుడు అదానీ వ్యవహారంపై మాట్లాడాను. బహుశా మీ సీనియర్ లీడర్ (ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ) బాధ పడ్డారేమో. బహుశా ఆ బాధ మీపైన (స్పీకర్‌ని ఉద్దేశిస్తూ) కూడా ప్రభావం చూపించి ఉండొచ్చు. అందుకు నేను మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను. కానీ నేను మాట్లాడింది నిజం. కానీ ఈ సారి బీజేపీ మిత్రులు ఏం భయపడాల్సిన పనిలేదు. నేను ఇప్పుడు అదానీ గురించి మాట్లాడడం లేదు"రాహుల్ ప్రసంగిస్తుండగా బీజేపీ ఎంపీలు గట్టిగా నినాదాలు చేశారు. ఆ సమయంలో రాహుల్ రూమీ కొటేషన్‌ని ప్రస్తావించారు. "మనసులో నుంచి వచ్చే మాటలు ఎప్పుడూ...మనసుని తాకుతాయి" అంటూ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

అవిశ్వాస తీర్మానాన్ని ప్రస్తావిస్తూ మణిపూర్ అంశంపై మాట్లాడారు రాహుల్ గాంధీ. మణిపూర్ రాష్ట్రాన్ని దేశంలో భాగంగా మోదీ సర్కార్ చూడడం లేదని విమర్శలు చేశారు. తాను మణిపూర్‌కి వెళ్లి అక్కడి బాధితులను పరామర్శించానని, ప్రధాని మోదీ మాత్రం ఇప్పటి వరకూ ఆ పని చేయలేదని విమర్శించారు. "ప్రధాని మోదీకి మణిపూర్ మన దేశంలోని భాగం కాదు. ఆ రాష్ట్రాన్ని మోదీ సర్కార్ ముక్కలు చేసింది" అంటూ విరుచుకు పడ్డారు. మణిపూర్‌లో భారత్‌ని హత్య చేశారంటూ తీవ్రంగా విమర్శించారు. మణిపూర్‌లో పర్యటించినప్పుడు చాలా మంది బాధితులను ఓదార్చినట్టు వెల్లడించారు రాహుల్ గాంధీ. కళ్లముందే భర్తను కాల్చి చంపినట్టు ఓ బాధితురాలు తనతో చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నట్టు వివరించారు. ప్రధాని మోదీని రావణాసురుడితో పోల్చారు రాహుల్. ఆయన అదానీ, అమిత్‌షా మాటలు తప్ప ఇంకెవరి మాటల్నీ వినిపించుకోరని అన్నారు. "ప్రధాని నరేంద్ర మోదీకి మణిపూర్ మన దేశంలో భాగంగానే కనిపించడం లేదు. ఆ రాష్ట్రంలో ఇండియాని బీజేపీ హత్య చేసింది. మణిపూర్ రెండు ముక్కలుగా చీలిపోయిందనేది వాస్తవం.

అసలు ఇప్పుడా రాష్ట్రం ఉనికే కనిపించడం లేదు. బీజేపీ ఎంపీలు మమ్మల్ని రాజస్థాన్‌కి వెళ్లమని సలహా ఇచ్చారు. నేను వెళ్తున్నాను. ప్రధాని మోదీ రావణాసురుడిగా మారిపోయారు. మొత్తం దేశాన్ని తగలబెడుతున్నారు. ముందు మణిపూర్‌తో మొదలు పెట్టారు. ఇప్పుడు హరియాణాలో ఇదే జరుగుతోంది. దేశం మొత్తాన్ని ఇలా తగలబెట్టాలనుకుంటున్నారు"భరత మాతపై రాహుల్ చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. నోరు జారకూడొద్దంటూ మందలించారు. ఇటీవల తాను దేశం ఒక మూల నుంచి మరో మూలకు పాదయాత్ర చేశానంటూ భారత్ జోడో యాత్ర గురించి చెప్పుకొచ్చారు. పాదయాత్ర ఎందుకు చేస్తున్నావని చాలామంది అడిగారు.. అయితే తాను కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేయడం వెనుక మీ లక్ష్యం ఏంటని అడిగారు. భారత దేశాన్ని అర్థం చేసుకునేందుకు, ప్రజలకు కలిసేందుకు పాదయాత్ర చేయాలనుకున్నాను అంటూ చెపాను.. అయితే తన పాదయాత్ర పూర్తి కాలేదని.. ఇక ముందు కూడా భారత్ జోడో యాత్ర కొనసాగుతుందన్నారు రాహుల్ గాంధీ.పాదయాత్ర ప్రారంభించిన మొదట్లో తనకు అహంకారం ఉండేదని గుర్తుచేసుకున్నారు. పాదయాత్ర కొనసాగుతున్న కొద్దీ తనలో అహంకారం క్రమంగా మాయమైందన్నారు. పాదయాత్రలో రోజూ విభిన్న రంగాల వారిని కలిశానంటూ చెప్పుకొచ్చారు.. సామాన్యులను, ధనవంతులను, వ్యాపారులను.. ఇలా అన్ని వర్గాలను కలిశాను. అందరితో కలుస్తూ.. అందరి మాటలు వింటూ పాదయాత్ర కొనసాగించా.. నేను నమ్మిన సత్యం కోసం జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని అన్నారు రాహుల్.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై గందరగోళంరాహుల్ గాంధీ ప్రసంగంపై బీజేపీ సభ్యుల అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రసంగాన్ని అడ్డుకుంటున్న బీజేపీ సభ్యులు ప్రయత్నించారు. కొన్నిరోజుల క్రితం తాను మణిపూర్ వెళ్లినట్లుగా చెప్పారు. ప్రధాని మోదీ ఇప్పటి వరకు మణిపూర్ వెళ్లలేదన్నారు. మణిపూర్ పునరావాస శిబిరాల్లోని మహిళలు, పిల్లలతో తాను మాట్లాడిన విషయాన్ని గుర్తు చేసుకున్నట్లుగా చెప్పారు. మణిపూర్ బాధితులకు మద్దతుగా తాను రాత్రంతా వారితో గడిపానంటూ.. ఆ మహిళ చెప్పిన విషయాన్ని సభ ముందు పెట్టారు.

మన సైన్యం తలచుకుంటే మణిపూర్‌లో ఒక్కరోజులోనే శాంతి సాధ్యం..కానీ ప్రభుత్వం అలా ఆలోచించడం లేదంటూ విమర్శించారు రాహుల్ గాంధీ.భరత మాతపై రాహుల్ చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. నోరు జారకూడొద్దంటూ మందలించారు.కేంద్రమంత్రి స్మృతి ఇరానీ కూడా రాహుల్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భరత మాతపై రాహుల్ అలాంటి వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ ఎంపీలు చప్పట్లు కొట్టడం సిగ్గు చేటు అంటూ మండి పడ్డారు. ఆ పార్టీ వైఖరేంటో దీంతో తేలిపోయిందని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. "మీరు ఇండియా కానే కాదు. అవినీతిని మొదలు పెట్టిందే మీరు. ప్రస్తుతం దేశ ప్రజలు వారసత్వ రాజకీయాలను కాదు అభివృద్ధిని విశ్వసిస్తున్నారు. మీ లాంటి వాళ్లు క్విట్ ఇండియా ఉద్యమాన్ని గుర్తు చేసుకోవాల

## మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా 'గుంటూరు కారం'

సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సూపర్ మాస్ ఎంటర్ టైనర్ 'గుంటూరు కారం' కోసం ముచ్చటగా మూడోసారి చేతులు కలిపారు. హారిక & హాసిని క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ ఈ సూపర్ కాంబినేషన్లో రూపొందుతోన్న చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఆగష్టు 9న సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా, స్టైలిష్ మాస్ అవతార్లో కనిపిస్తున్న మహేష్ బాబు సూపర్ మాస్ పోస్టర్ లను చిత్ర బృందం విడుదల చేసింది. పోస్టర్ లో లుంగీ కట్టుకొని, కళ్లద్దాలు పెట్టుకొని, బీడీ కాలుస్తున్న మహేష్ బాబు లుక్, అలాగే మరో చిత్రం లో జీన్స్, బ్లాక్ టీ షర్ట్ పై రెడ్ కలర్ షర్ట్, ఎర్రని తలపాగా తో ప్రత్యర్థుల తో తలపడుతున్నట్లుగా మహేష్ కనిపిస్తున్న వైనం కట్టిపడేస్తోంది. గ్లింప్స్ కి ఎస్. థమన్ అందించిన నేపథ్య సంగీతం విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను మరింత పెంచింది. అత్యంత విజయవంతమైన కలయికగా పేరు తెచ్చుకున్న త్రివిక్రమ్-థమన్ కాంబినేషన్ పై ఉన్న అంచనాలను దృష్టిలో పెట్టుకొని.. థమన్ అద్భుతమైన సంగీతాన్ని అందించడానికి కృషి చేస్తున్నారు. గుంటూరు కారం షూటింగ్ను ఆగస్టు ద్వితీయార్థంలో పునఃప్రారంభించనున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2024, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాలో యువ సంచలనం శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా, మీనాక్షి చౌదరి మరో కథానాయికగా నటిస్తున్నారు. టైటిల్ కి తగ్గట్లుగానే, గుంటూరు కారం చాలా ఘాటుగా ఉంటుందని మేకర్స్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



## 'పార్ట్‌నర్' ఆగస్టు 25న విడుదల

ఆది పినిశెట్టి, హన్సిక మోత్వాని ప్రధాన పాత్రలలో మనోజ్ ధమోధరన్ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ కామెడీ & కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'పార్ట్ నర్'. ఫన్ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై ఎంఎస్ మురళీధర్ రెడ్డి నిర్మాతగా బి.జి.గోవింద్ రాజు సమర్పణలో తెలుగు, తమిళ్ ఏకకాలంలో ఆగస్టు 25న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఆగస్టు 15న థియేట్రికల్ ట్రైలర్ ని విడుదల చేయనున్నారు. 'హిలేరియస్ ఫాంటసీ ఎంటర్ టైనర్ గా రూపొందిన 'పార్ట్ నర్' అవుట్ అండ్ అవుట్ కామెడీ తో ఫ్యామిలీ ఆడియన్స్ విశేషంగా ఆకట్టుకుంటుంది. డిఫరెంట్ కాన్సెప్ట్ తో అన్ని వర్గాల ప్రేక్షకులకు అలరిస్తుంది. మేము నవ్వించడానికి రెడీ.. మీరు నవ్వడానికి రెడీనా ?'' అన్నారు ఫన్ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ మేకర్స్. ఈ చిత్రంలో యోగిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. పల్లక్ లాల్వానీ, పాండిరాజన్, రోబో శంకర్ ఇతర ముఖ్య పాత్రలలో కనిపిస్తారు. ఈ చిత్రానికి సంతోష్ ధయానిధి సంగీతం అందిస్తుండగా, షబీర్ అహమ్మద్ సినిమాటోగ్రఫర్. ప్రదీప్ రాఘవ్ ఎడిటర్. తారాగణం: . ఆది పినిశెట్టి, హన్సిక మోత్వాని, యోగి బాబు, పల్లక్ లాల్వానీ, పాండిరాజన్, రోబో శంకర్ , జాన్ విజయ్, రవి మరియ, టైగర్ తంగదురై





## మనసులో మాట!


ఆమిర్‌ఖాన్, రీనాదత్తాల కూతురు.. ఇరా ఖాన్ త్వరలో పెండ్లి చేసుకోబోతున్నది. డిప్రెషన్ నుంచి తనను దూరం చేసిన కోచ్.. శిఖరేనే మనువాడబోతున్నది. ఈ మధ్య ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని భావాలన్నీ పంచుకుంది. చిన్నప్పుడు అమ్మానాన్న నన్ను ఒళ్లో కూర్చోబెట్టుకుని 'రోజూ శుభ్రంగా పళ్లు తోముకోవాలి. లేకపోతే పుచ్చుపట్టిపోతాయి. డాక్టర్లు పీకేస్తారు జాగ్రత్త!' అని చెప్పారే కానీ, మనసును శుభ్రంగా ఉంచుకోవడం ఎలాగో చెప్పలేదు. కాబట్టే, నేను ఓ దశలో డిప్రెషన్‌కు గురయ్యాను. బాల్యం నుంచీ అంతే. మనసులోని భావాలు ఎవరితోనూ పంచుకునేదాన్ని కాదు. ఏడుపు వచ్చినా.. తలుపులు బిగించుకుని ఒంటరిగా ఏడ్చేదాన్ని. ఈ స్వభావమే నన్ను డిప్రెషన్ వైపు నడిపించిందేమో. నిజానికి ప్రతి సమస్యనూ డిప్రెషన్‌తో ముడిపెట్టలేం. డిప్రెషన్ అనేది జన్యుపరమైన కారణాలతో రావచ్చు, మానసికమైన ఇబ్బందుల వల్ల రావచ్చు, సామాజిక పరిస్థితుల వల్ల కూడా రావచ్చు. నా విషయంలో ఈ మూడూ కలగలిసి దాడి చేసినట్టు అనిపిస్తున్నది. అమ్మానాన్న విడిపోవడం నా జీవితంలో ఓ దురదృష్టకరమైన సంఘటన. ఆ ఘట్టం కూడా ప్రశాంతంగా జరగలేదు. మీడియాలో అనేక కథనాలు. ఇంట్లో ఓ మోస్తరు యుద్ధాలు. అన్నీ చూస్తూ పెరిగాన్నేను. విడాకులు తీసుకోవడం తప్పేం కాదు. కానీ తీసుకునే తీరులోనే ఉంది సమస్య. మనం బాధలలో ఉన్నప్పుడే నలుగురూ పలకరిస్తారని, ప్రేమ కురిపిస్తారనీ.. నాకు అనిపించేది. దీంతో లేని కష్టాలను కూడా ఊహించుకుని బాధపడేదాన్ని. ప్రతి మనిషికీ ఒక సపోర్ట్ సిస్టమ్ అవసరం. కాస్త ఆలస్యంగా అయినా నన్ను ప్రేమించే ముగ్గురు వ్యక్తులతో.. అమ్మ, నాన్న, కిరణ్ ఆంటీ ఓ గ్రూప్ ఏర్పాటు చేశాను. వాళ్లతో చాలా విషయాలు చర్చించుకుంటాను. దీంతో మనసు తేలిక పడుతుంది. గుండె బరువు దిగిపోతుంది. నాలాంటి ఎంతోమంది కోసం ఓ ఫౌండేషన్ స్థాపించాను. ఆ సంస్థ మానసిక ఆరోగ్యం గురించి ప్రచారం చేస్తుంది.

## పెద్ద కాపు-1 పాట పొల్లాచ్చిలో

సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో విరాట్ కర్ణ హీరోగా సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ 'అఖండ'ను అందించిన ద్వారకా క్రియేషన్స్ మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న న్యూ ఏజ్ పొలిటికల్ డ్రామా 'పెద్ద కాపు1'. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, ఫస్ట్ సింగల్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంలోని చివరి పాట చిత్రీకరణ ఈ రోజు నుంచి పొల్లాచ్చిలో జరుగుతోంది. లీడ్ పెయిర్ పై గ్రాండ్ గా చిత్రీకరిస్తున్న ఈ పాటకు రాజు సుందరం కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ పాట చిత్రంలో ప్రత్యేకంగా నిలవనుంది. ఈ పాటతో సినిమా షూటింగ్ పూర్తవుతుంది. అణచివేత, ఘర్షణల నేపథ్యంలో సాగే సినిమా ఇది. టీజర్‌లో శ్రీకాంత్ అడ్డాల కథకథనాన్ని మునుపెన్నడూ చేయని విధంగా చాలా కొత్తగా ప్రజంట్ చేశారు. టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. మిక్కీ జె మేయర్ స్కోర్ చేసిన ఫస్ట్ సింగల్ 'చనువుగా చూసిన' పాట సోల్‌ఫుల్ మెలోడీ ఆఫ్ ది సీజన్ గా చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. హీరో విరాట్ కర్ణ ప్రమోషనల్ కంటెంట్ తో ఆకట్టుకుంటున్నారు. తొలి సినిమా అయినప్పటికీ ఎంతో అనుభవం వున్న నటుడిలా ఇంటెన్స్ రోల్ లో చాలా సహజంగా కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. ఛోటా కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. ప్రముఖ యాక్షన్ దర్శకుడు పీటర్ హెయిన్స్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. మిర్యాల సత్యనారాయణ రెడ్డి సమర్పిస్తున్నారు. నటీనటులు: విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాస్తవ, రావు రమేష్, నాగ బాబు, తనికెళ్ల భరణి, బ్రిగడ సాగ, రాజీవ్ కనకాల, అనసూయ, ఈశ్వరి రావు, నరేన్ తదితరులు.



## 'తోడై నువ్వుండక' పాట విడుదల



ఏనుగంటి ఫిల్మ్ జోన్ పతాకం పై లక్ష్మణ్ చిన్నా ప్రధాన పాత్ర పోషిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం "నచ్చినవాడు". ఇటీవలే విడుదల అయిన థియేట్రికల్ ట్రైలర్ కు మంచి స్పందన లభించింది. 'నా మనసు నిన్ను చేర' పాటను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విని పాటలు చాలా బాగున్నాయి అని కామెంట్ చేశారు. ఏప్రియల్ నెలలో విడుదలయిన "ఎదపొంగెనా ఏమో " పాట టాప్ ఇండియన్ సాంగ్ ఆఫ్ ది వీక్ గా ఎంపిక అయ్యింది. ఇప్పుడు సంగీత దర్శకుడు మిజో జోసెఫ్ స్వరపరిచిన 'తోడై నువ్వుండక' అనే మెలోడీ పాటను అక్కినేని అమల విడుదల చేశారు. ప్రముఖ గాయకురాలు సయొనోరా ఫిలిప్స్ పాడగా, యువ పాటల రచయిత హర్షవర్ధన్ రెడ్డి రచించగా, ఆదిత్య మ్యూజిక్ ద్వారా యూట్యూబ్ లో మంగళవారం విడుదలయింది. అక్కినేని అమల 'తోడై నువ్వుండక' పాటను వీక్షించి తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. మంచి మెలోడీ పాటను అందించిన సంగీత దర్శకుడు మిజో జోసెఫ్ తన శుభాకాంక్షలు తెలుపుతూ, సినిమా మంచి విజయం సాధించాలి అని తమ అభినందనలు తెలియజేశారు. దర్శక నిర్మాత లక్ష్మణ్ చిన్నా మాట్లాడుతూ... అక్కినేని అమల కి ధన్యవాదాలు. మా నచ్చినవాడు చిత్రం లో అందమైన మెలోడీ పాట 'తోడై నువ్వుండక', ఇలాంటి మంచి పాటను అమల విడుదల చేయడం చాలా సంతోషం. ఈ చిత్రం స్త్రీ సెల్ఫ్ రెస్పెక్ట్ కథాంశంగా చేసుకుని అల్లిన ప్రేమ కథా చిత్రం, హాస్యానికి పెద్దపీట వేస్తూ, నేటి యూత్ కి కావాల్సిన ప్రతి అంశం ఇందులో పొందుపరిచారు. ఆగస్టు 24న విడుదల చేస్తున్నాం" అని తెలిపారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com